manachourasta
# మన చౌరాస్తా
The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 240 | మంగళవారం | 11.03.2025



## రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన
# గ్రహణం
### ఆయన వల్లే రాష్ట్రంలో కరువు

- పాలన చేతకాక ప్రకృతి, ప్రతిపక్షాలపై నిందలు
- జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయ్..
- నీళ్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సోయిలేదా..
- రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

2లో..

'రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన గ్రహనం.. రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పాడిన కరువు కాలం తెచ్చింది కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు.. పాలన చేతకాక దానిని కప్పిపుచ్చుకునేందుకు సీఎం కాలం.. ప్రతిపక్షాలపై లేనిపోని నిందలు వేస్తుండు..' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ సర్కారుపై విరుచుకు పడ్డారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి



## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి
- వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళలు గణనీయాభివృద్ధి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

3 లో

**సమాజాభివృద్ధిలో** మహిళల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- మన చౌరాస్తా, జనగామ



### రఘునాథపల్లి పీఎస్‌ను
## పరిశీలించిన సీపీ

- పెండింగ్ కేసులపై ఆరా..

4



### రైతు సంక్షేమమే
## ప్రభుత్వ ధ్యేయం

- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్

4



### కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిపై
## చర్యలు తీసుకోవాలి

- ప్రజావాణిలో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

4

General News



# రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన గ్రహణం

- ఆయన వల్లే రాష్ట్రంలో కరువు
- పాలన చేతకాక ప్రకృతి, ప్రతిపక్షాలపై నిందలు
- జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయ్..
- నీళ్ల మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డికి సోయిలేదా..
- రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

'రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి పట్టిన గ్రహనం.. రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పాడిన కరువు కాలం తెచ్చింది కాదు.. రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు.. పాలన చేతకాక దానిని కప్పిపుచ్చుకునేందుకు సీఎం కాలం.. ప్రతిపక్షాలపై లేనిపోని నిందలు వేస్తుండు..' అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారితో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ సర్కారుపై విరుచుకు పడ్డారు.

'మొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కేసీఆర్ , హరీశ్‌రావు సంతోషపడుతున్నారని అన్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయి. కానీ ఆనాడు ఎందుకు పంటలు ఎండలేదు. ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి? మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవి. కేసీఆర్ పాలనలో ఒక ఎకరం కూడా ఎండలేదు. రేవంత్‌రెడ్డి పాలన చేతకాక ప్రకృతి, ప్రతిపక్షాలపైన నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికి రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు..' అని మండిపడ్డారు.

## మేం అడ్డు పడ్డామా..!

' దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్ కు రూ.7000 కోట్లు బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులు పంపుల మోటర్లు ఆన్ చేయలేదు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవి, పొలాలకు నీళ్లు వచ్చేవి.. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీశ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నిలుచున్నారా?' ప్రశ్నించారు.

## రేవంత్‌రెడ్డి ట్వంటీ.. ట్వంటీ పాలన...

సీఎం రేవంత్ రెడ్డి ది ట్వంటీ.. ట్వంటీ మ్యాచ్ అని చెప్పుకుడన్నాడు.. నిజంగా ఆయనది ట్వంటీ.. ట్వంటీ పాలనే అని హరీశ్‌రావు ఎద్దేవ చేశారు. 'ఫైనాన్స్ లో ఏ బిల్లు ఇవ్వాలంటే 20 శాతం కమిషన్ ఇవ్వాల్సిందేనట.. రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20 పర్సంటేజీ, మున్సిపల్ డిపార్ట్ మెంట్లో అపార్ట్మెంట్ లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్ ఇవ్వాలన్న 20 శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనట..' అని ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యం వల్లనే వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ అన్నారు.

## మేం ఒడిసిపట్టి.. వాళ్లు వదిలిపెట్టిద్రు...

ఈసారి ప్రకృతి కనికరించింది. పోయిన సారి కంటే ఈసారి వర్షాలు సమృద్ధిగా పడ్డాయని హరీశ్‌రావు అన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు చుక్క చుక్కను ఓడిసిపడితే.. రేవంత్ రెడ్డి ఏమో నీళ్లును వృథాగా వదిలిపెట్టి ఇప్పుడు ప్రకృతిపై నిందలు వేయడం సరికాదన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వంతో పోరాటం చేసి ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ సెక్రటరీ చుట్టూ తిరిగి వెంటపడి 30 రోజులకి ఏడు కోట్ల రూపాయలు విడుదల చేయించుకొని మోటర్లు రిపేర్ చేపించారు. 33 రోజులు మోటర్లు బాగు చేసి ఉంటే ఈ నీళ్ల కరువు వచ్చేది కాదన్నారు. ఇప్పుడు మోటార్ ఆన్ చేసిన నీళ్లు అందని పరిస్థితి ఉందన్నారు. ఒక వరంగల్ జిల్లాలోని లక్ష ఎకరాలు ఎండిపోతున్నాయి అంటే ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ రెడ్డి చేతకానితనం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు.

## చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నడు..



'కృష్ణా నదిలో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. బాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు. బాబు కు రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడు.' అని మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఇక ఇరిగేషన్ మంత్రి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మౌనంగా ఎందుకు ఉండున్నాడని ప్రశ్నించారు. ఉత్తంకుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా చంద్రబాబు దగ్గరికి వెళ్లి భోజనం చేసి వచ్చాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడు. ఈ కారణంగా ఈ రోజు నల్గొండ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్ నగర్ లో కూడా పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ కళ్లు తెరిచి దేవాదుల ఫేజ్ 3 మోటార్ ఆన్ చేసి నీటి కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.20 వేల పరిహారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జనగామ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి , మాపీ ఎంపీపీ కలింగ రాజు, మాజీ కౌన్సిలర్లు బండ పద్మా యాదగిరిరెడ్డి, పేర్నీ స్వరూప, అనిత, ముస్త్యాల దయాకర్, ఎండీ సమద్, బీఆర్‌ఎస్ పట్టణ తాళ్ల సురేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, నాయకులు పానుగంటి ప్రవీణ్, మసీ హుర్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- అధికారులు సమయపాలన పాటించాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్‌ఆర్‌ఎస్ పై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, మార్చ్ 31 వరకే రాయితీ వర్తిస్తుందని, ప్రతి దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు నీటి వనరులపై క్షుణ్ణంగా సమీక్షించి, నీటి వనరుల మరమ్మతులు పూర్తిచేయాలని, అలాగే తాగునీటి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు. 12 మండలాల్లోని ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని, వీటి నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను, అన్ని శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జలుబు, దగ్గు, జ్వరం వంటివి విజృంభించకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, ఫ్లోర్ వారీగా కమిటీలను నియమించామని, అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని, జిల్లా, మండల స్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా అన్ని శాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని కచ్చితంగా వేయాలని, ప్రతి రోజూ సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీఓ గోపీరాం, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలపై అలసత్వం తగదు

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 73 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



Local News



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి
- వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళలు గణనీయాభివృద్ధి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టరేట్ లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ తో కలిసి ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు కచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని, అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే ఆర్బీఎస్కేల ద్వారా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్లజోళ్లను అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అలాగే ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

### టీఆర్ పీఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్



**శాయంపేట, మన చౌరాస్తా :** శాయంపేట మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని టీఆర్ పీఎస్ మండల నూతన అధ్యక్షుడు సామల మధుసూదన్ సోమవారం ఓ ప్రకటలో తెలిపారు. ఆదివారం శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో తనను టీఆర్ పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండల పరిధిలోని పలు గ్రామ కమిటీల అధ్యక్షులతో పాటు కులబాంధవులందరికీ కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్ పీఎస్) బలోపేతానికి కృషి చేస్తానని, స్వర్గీయ రామా శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తానని తెలిపారు. మండల కేంద్రంలోపాటు అన్ని వివిధ గ్రామాల పద్మశాలి ప్రముఖులను, కుల పెద్దలను కలుపుకుని, వారి సలహాలు, సూచనలతో కులబాంధవులు అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా, నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సామల మధుసూదన్ ను టీఆర్ పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ఎన్నికల అధికారి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు బిల్లా యాదగిరి, బాసాని చంద్రప్రకాశ్, తదితరులు అభినందించారు. మండల కమిటీ ఎన్నిక కోసం నాకు వెన్నుదన్నుగా నిలిచిన వావిలాల వేణు, పల్నాటి జలంధర్, గుర్రం అశోక్, దుంపేట్ రమేష్, కందకట్ల ప్రకాష్, దుంపేటి రమేష్, సామల భిక్షపతి, బూర పైడి, బూర ఈశ్వరయ్య, అల్లె రాజీరు, బాసని లక్ష్మీ నారాయణ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బొమ్మకూరు రిజర్వాయర్ వద్ద కాంగ్రెస్ నాయకుల పూజలు



**నర్మెట, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గంలోని పంటలకు నీరందించేందుకు బొమ్మకూరు రిజ్వాయర్‌లోని గోదావరి జలాలను వదిలారు. జనగామ ప్రజల, రైతుల నీటి సమస్య తీర్చిన భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన జనగామ నియోజకవర్గంలోని రిజర్వాయర్లను ఇటీవల సందర్శించారని ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి గౌడ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సమస్య వివరించి గోదావరి జలాలను విడుదల చేయించారన్నారు. బొమ్మకూరు రిజర్వాయర్ లోకి గోదావరి జలాలు వస్తున్న సందర్భంగా సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గోదావరి జాల్లో పూలు చల్లి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీలకు జనగామ ప్రజల పక్షాన, రైతుల పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నట్టు అభిగౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధు సేటు, హన్మంతపూర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఇరిగే యాదగిరి, వల్లల లక్ష్మయ్య, రామగుండం ఆంజనేయులు, రామ చంద్రం, యాదగిరి, యాట నాగరాజు, పవన్, ఇట్టబోయిన శేఖర్, మొగిలి ప్రవీణ్, సుందర్, ఉదయ్, రాజు, కార్తీక్, ప్రేమ్ పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే ధ్యేయం

- జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ఈ సీజన్‌లో మొదటి సారి తీసుకొచ్చిన వడ్లకు ప్రత్యేక పూజలు చేసి కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యానికి మద్దతు ధరలు పొద్దలాంటే వ్యవసాయ మార్కెట్ లోనే విక్రయించాలని అన్నారు. అదేవిధంగా దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా జనగామ మార్కెట్ కమిటీ చొరవ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు నాగబండి రవీందర్, నామాల శ్రీనివాస్, బానోత్ బన్సీ నాయక్, బొట్ల నర్సింగరావు, ఆడ్తీ అసోసియేషన్ అధ్యక్షుడు మశెట్టి వెంకన్న, ఏఎంసీ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, నాగార్జున, వ్యాపారులు, రైతులు వెంకటేష్, రమేష్, వెంకటయ్య, ఏఎంసీ సిబ్బంది, దడువాయిలు, హమాలీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిపై చర్యలు తీసుకోవాలి





**జనగామ, మన చౌరాస్తా :** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చిన ఆ పార్టీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి చర్యలు తీసుకుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జనగామ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. పాలకుర్తిలో కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి తానే ఎమ్మెల్యేగా చలామణి అవుతున్నారని ఆరోపించారు. కొన్ని రోజుల కింద ఆమె ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేసినందుకు ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి, సురేశ్, మల్లేశ్, సీహెచ్ రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావం ఉంటే ప్రజాదరణ లభిస్తుంది

**జనగామ, మన చౌరాస్తా :**



వృత్తి లోగాని ప్రవృత్తి లో గాని సేవా భావంతో పని చేస్తే ప్రజాదరణ తప్పక లభిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డా. డి.లవకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జనగామలో డా.రంజిత్ కుమార్, డా. విజ్ఞశ్రీ దంపతులు నెలకొల్పిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్, నవ్య స్కిన్ క్లినిక్ లను లవకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రి లోని వివిధ విభాగాలను ఐ.ఎం.ఏ నాయకులు డా. సి. హెచ్. రాజమౌళి, డా.పి. సుగునాకర్ రాజు, డా. జి. గోపాల్ రెడ్డి, డా. ఎల్. లక్ష్మీనారాయణ నాయక్, డా . జే. బాలాజీ, డా. విజయలక్ష్మి, లయన్స్ నాయకులు కన్న పరశురాములు, సి హెచ్. రవీందర్ రెడ్డి ప్రారంభించారు. జనగామ ప్రాంతంలో నరాల (న్యూరో) వైద్య నిపుణుడు గా ప్రాచుర్యం పొందిన డా. రంజిత్ స్వయంగా స్థాపించిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్ విశేష ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు డా. దంపతులను అభినందించారు.

### రఘునాథపల్లి పీఎస్‌ను పరిశీలించిన

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సదర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు, రికార్డ్ గదులను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం, స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మొక్కల పెంపకంపై సీపీ అధికారులను అభినందించారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.



### తాటిచెట్టుపై నుంచి పడి

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు
- గీత కార్మికులకు అండగా ఉంటున్న సుప్రజా ఆసుపత్రి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో బాల్నే శ్రీనివాస్ గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన శ్రీనివాస్‌ను గ్రామస్తులు 108 ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం, శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజా ఆసుపత్రి కి తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ గీతకార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా తమ ఆసుపత్రి లో ఉచిత వైద్యం అందిస్తామన్నారు. గాయాలైన శ్రీనివాస్ ను కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ పరామర్శించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కేజీకేఎస్ జనగామ జిల్లా కార్యదర్శి, బాల్నె వెంకటమల్లు, రావుల రఘుగౌడ్, బాల్నె ఉమాపతి గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలి



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం మర్రిముస్త్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు బొంగు రాజేందర్ రెడ్డి పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనుబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కొమురవెల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.11,116 ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 5,116 అందజేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్కూల్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, కొమురవెల్లి మండల మాజీ ఎంపీపీ తలారి కీర్తన కిషన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు చదరపల్లి నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ బద్దిపడగ నర్సింహారెడ్డి, నాయకులు బొడుగం వంశీ, రవీందర్ రెడ్డి, మంకెన సంజీవరెడ్డి, తలారి కిషన్, చందు, సురేందర్ పాల్గొన్నారు.